www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 1, డిసెంబర్ 2025 | పేజీలు:4

## సర్పంచ్ టికెట్ దక్కేదెవరికో?

- రాయపర్తి సర్పంచ్ రేసులో పలువురు పాత, కొత్త నేతలు
- టికెట్ వేటలో తెర వెనుక రాజకీయం!
- అధిష్ఠానం నిర్ణయంపై ఆశావహుల ఎదురుచూపు
- టికెట్ ఇప్పిస్తామంటూ ఆశావహులకు ఎరవేస్తున్న కొందరు నాయకులు?

2







# చర్లపాలెంలో బిఆర్ఎస్ ఖాళీ

- కాంగ్రెస్ పార్టీకే జై.. అంటున్న చెర్లపాలెం ప్రజలు..
- కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరిక..
- కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన ఝాన్సీరెడ్డి
- రోజు రోజుకు డీలాపడుతున్న బీఆర్ఎస్

తొర్రూర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 30:

తొర్రూర్ మండలం చెర్లపాలెంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమూహంగా రాజీనామా చేసి, ఆదివారం అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన దిశలో కృషి చేస్తోందని, అందుకే తమ రాజకీయ ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీతో కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ చెర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ వైపు ప్రజలు చూస్తుండటం హర్షణీయం. పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు చేరిక కావడం పార్టీ బలం మరింత పెరిగినట్లు స్పష్టం చేస్తోంది" అని తెలిపారు చెర్లపాలెం గ్రామంలో జరిగిన ఈ చేరికలతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. గ్రామ రాజకీయాల్లో ఇది కీలక మలుపుగా భావిస్తున్నారు.

# గుట్టుగా.. యోగా టీచర్ల భర్తీ?

- నోటిఫికేషన్ ఇవ్వరు.. వివరాలు చెప్పరు
- పీఎం శ్రీ స్కూళ్లల్లో హెచ్ఎంలు, ఎస్ఓల ఇష్టారాజ్యం
- నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలంటున్న నిరుద్యోగులు
- వనపర్తి జిల్లాలో చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు





వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-నవంబర్30:

వనపర్తి జిల్లాలో విద్యాశాఖ ప్రతి నిత్యం ఏదో ఓ సంఘటనతో వార్తల్లోకి రావడం షరా మామూలు అయింది. ఈ జిల్లా విద్యాశాఖ అధికారులకు తమ జిల్లా పరిధిలో ఏం జరుగుతుందో కూడా పర్యవేక్షణ చేసే తీరిక, ఓపిక లేకుండా పోయింది. తన స్థానంలో మరో టీచర్‌ను పెట్టి పాఠాలు చెప్పించడం, తనపేరిట పూర్తి జీతం తీసు కుంటున్నా ఇక్కడి అధికారులకు పట్టింపు ఉండదు. ఏకంగా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు పర్యటించి తనిఖీలు చేసి గుర్తిస్తే కానీ.. ఇక్కడి అధికారులు మేల్కొనే పరిస్థితి లేకుండా పోయింది. తాజాగా వనపర్తి జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలల్లో

మిగతా 3లో..




# మర్పల్లి మండలంలో నామినేషన్ల పర్వం

నేటి ఫోకస్ న్యూస్: బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్. 30

మర్పల్లి మండల పరిధిలోని సర్పంచ్ ఎన్నికల సంబంధించి ఆదివారం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది కాగా మర్పల్లి మండలంలోని గ్రామాల్లో ఒకటవ రోజునా సర్పంచ్ అభ్యర్థులు 26 మంది అలాగే వార్డ్ మెంబర్21 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది అని అధికారుల బృందం ఎంపీడీవో సిటీ జయరాం తెలిపారు.

# గుర్తూరు సర్పంచ్ అభ్యర్థిగా మాధవి పూర్ణచందర్

## తొలిరోజు నామినేషన్ వేసిన మహిళా నాయకురాలు

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 30



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొలి విడత నామినేషన్ల ప్రక్రియ ఆరంభమైంది. ఆదివారం మండ లంలోని గుర్తురు గ్రామంలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ మహిళా నేత వెల్తూరి మాధవి పూర్ణ చందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం పది న్నర గంటల నుంచి సాయంత్రం 5 వరకు నామి నేషన్లు స్వీకరించారు. డిసెంబర్ 2న సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల సమయం ముగుస్తుంది. డిసెం బర్ 3న నామినేషన్లు పరిశీలించి చెల్లుబాటైన నామి నేషన్ల వివరాలు ప్రకటిస్తారు. తిరస్కరించిన నామి నేషన్లపై డిసెంబరు 4న అప్పీళ్లు స్వీకరించి మరుసటి రోజున పరిష్కరిస్తారు. డిసెంబరు 6వ తేదీన మధ్యా హ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను ప్రకటించనున్నారు. డిసెంబర్ 14న పోలింగ్ జరగనుంది. కాగా కాంగ్రెస్ పార్టీలో క్రమ శిక్షణ గల కార్యకర్తగా వెల్తూరి మాధవి పూర్ణచందర్ ఉన్నారు. దళిత , సామాజిక ఉద్యమాల్లో వారు క్రియా శీలకంగా వ్యవహరిస్తున్నారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఈ యశస్విని రెడ్డిల నాయకత్వంలో గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. పార్టీ నాయకత్వం ఆదేశించి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటిస్తే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని మాధవి పూర్ణచందర్ వెల్లడించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్ లకు స్వేటర్ల పంపిణీ

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు నవంబర్ 30



లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఆదివారం పేపర్ బాయ్స్ లకు స్వెటర్లను పంపిణీ చేశారు. అనంతరం లావణ్య మెడికల్ నిర్వాహకులు మాదారపు వేణుగోపాల్ తండ్రి మాదారపు కృష్ణమూర్తి జ్ఞాపకార్థం మెడికల్ షాప్ ముందు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పిడిజి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పేపర్ బాయ్స్ లు తెల్లవారుజామున చలిలో వణుకుతూ పేపర్లను వేస్తున్నారని, అందుకు గమనించి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వేటర్లను అందజేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రామ నర్సయ్య మాట్లాడుతూ పేపర్ బాయ్స్ లు తెల్లారక ముందే వివిధ పత్రికలను పాఠకులకు అందజేస్తున్నారని అన్నారు. సేవలందిస్తున్న పేపర్స్ పేపర్ బాయ్స్ లకు ఆనందం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్సీలు లయన్ దామెర సరేష్, లయన్ డాక్టర్ యాదగిరి రెడ్డి, లయన్ విశ్వేశ్వర రావు, పి.వెంకటేశ్వర్లు క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజీనపల్లి శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ లయన్ బోనగిరి శంకర్, లయన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ టికెట్ దక్కేదెవరికో?

## రాయపర్తి సర్పంచ్ రేసు: ఆశ-ఆందోళనల మధ్య కాంగ్రెస్ టికెట్ వేట!

## కాంగ్రెస్: టికెట్ దక్కేదెవరికో? అధిష్ఠానం నిర్ణయంపై ఆశావహులు 'ఆందోళన'

రాయపర్తి నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ నవంబర్ 39



స్థానిక ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో, రాయపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ టికెట్ వ్యవహారం ఇప్పుడు గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఒక్క టికెట్ కోసం బలమైన ఆశావహులు రంగంలోకి దిగడంతో, టికెట్ ఎవరికి దక్కుతుందనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**అధిష్ఠానం చూపు ఎవరి వైపు?**

టికెట్ కోసం పలువురు ముఖ్య నాయకులు, పాత కొత్త నేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, పార్టీ అధిష్టానం ఎవరిని ఎంపిక చేస్తుందో అనే సందిగ్ధత అభ్యర్థుల్లో ఆందోళన పెంచుతోంది. "రేసులో ఉన్నామనే ధీమా ఉన్నా, చివరి క్షణంలో అధిష్టానం మనసు మారి ఇంకొకరి పేరు ప్రకటిస్తుందేమో" అనే భయం వారిని వెంటాడుతోందని తెలుస్తోంది. టికెట్ తమకే దక్కాలని వారు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తూ, నిత్యం జిల్లా స్థాయి నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

**తెర వెనుక 'సెటిల్‌మెంట్ ఆరోపణలలు**

ఈ సందిగ్ధతను తమకు అనుకూలంగా మార్చుకు నేందుకు కొందరు స్థానిక, మొండి నాయకులు (చోటా మొటా లీడర్లు) ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తామే టికెట్ ఇప్పిస్తామని హామీ ఇస్తూ, ఆశావహుల వద్ద 'సెటిల్ మెంట్లు' చేసుకుం టున్నారని, దీని ద్వారా లబ్ధి పొందాలని చూస్తున్నారని కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే ఆరోపిస్తు న్నారు. ఆరోపణ పార్టీలో ఎలాంటి అధికారం లేని కొంతమంది నాయకులు నీకే టికెట్ అంటూ హామీలిచ్చి ఆశావహులను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి అమాయ కత్వాన్ని ఆసరాగా తీసుకుని ఆర్థికంగా లాభం పొందాలని చూస్తున్నారు," అని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించారు.

**అదృష్టం ఎవరిని తడుతుందో?**

మొత్తం మీద, రాయపర్తి కాంగ్రెస్ సర్పంచ్ టికెట్ ఒక మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆశావహుల ప్రయత్నాలు, స్థానిక నాయకుల రాజకీయం, అధిష్టానం నిర్ణయం... వీటన్నింటి మధ్య అదృష్టం ఎవరి తలుపు తడుతుందో చూడాలి. పార్టీ అధిష్టానం ఏక్షణమైనా అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం ఉన్నందున, అందరి దృష్టి ప్రస్తుతం అధిష్టానం ప్రకటనపైనే ఉంది.

# గుట్టుగా.. యోగా టీచర్ల భర్తీ?

(మొదటి పేజి తరువాయి)




ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా తమకు నచ్చిన వారిని యోగా టీచర్లుగా నియమించుకోవడం వెలుగులోకి వచ్చింది.
ప్రస్తుతం నిరుద్యోగ సమస్య భారీగా ఉండడంతో పీజీలు, డిగ్రీలు , బీఈడీలు ఇలా ఉన్నత విద్యను చదివిన వారు సైతం ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు. పైగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీసం అటెండర్ ఉద్యోగం ఖాళీగా ఉన్నా చేసేందుకు ఎంతో మంది ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు సిద్దంగా ఉన్నారు. కాని వనపర్తి జిల్లాలో పైరవీలు, పలుకుబడి ఉన్నవారు ఎలాంటి నోటిఫికేషన్ లేకుండానే కమీషన్లు ఇచ్చి గుట్టుగా ప్రభుత్వ స్కూళ్లు, కేజీబీవీలు, ఇలా వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొందుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా వనపర్తి జిల్లాలోని పీఎం శ్రీ స్కూళ్లల్లో యోగా టీచర్ల ఉద్యోగాలను ఆయా స్కూళ్లు, కేజీబీవీలలో గుట్టుగా భర్తీ చేసుకోవడాన్ని నిరుద్యోగులు తప్పుపడుతున్నారు. వనపర్తి జిల్లాలో సుమారు 27 పాఠశాలలు పీఎం శ్రీ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో ప్రత్యేక విద్యా ప్రణాళిక ద్వారా అన్ని మౌళిక సదుపాయాలను కల్పించడంతో పాటు ప్రత్యేక కార్యాచరణ ద్వారా విద్యను అందించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా పీఎంశ్రీ పాఠశాలల్లో ప్రతినెల రూ. 8వేల గౌరవ వేతనం చెల్లిస్తూ యోగా టీచర్లను నియమించేందుకు ఆదేశాలు వచ్చాయి. కాని వనపర్తి జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల హెచ్ఎం లు, కేజీబీవీ ఎస్ఓ లు ఈ విషయాన్ని బయటికి పొక్కనివ్వకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని, పైరవీలు, పలుకుబడిఉన్న వారిని యోగాటీచర్లుగా నియమించుకుంటున్నారని జిల్లాలోని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అన్ని పీఎం శ్రీ స్కూళ్లకోసం నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ ఆధారంగా యోగా టీచర్ల ఉద్యోగాలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**పీఎం శ్రీ నిధుల గోల్ మాల్ పై ఏసీబీ కి ఫిర్యాదులు..?**

వనపర్తి జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగంలోనూ భారీగా అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నిధుల వినియోగంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, కేజీబీవీ ఎస్ఓ లు కుమ్మక్కై అందినకాడికి స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పైగా పీఎం శ్రీ పాఠశాలల్లో స్టూడెంట్లను సబ్జెక్ట్ నాలెడ్జ్ కోసం టూర్లకు తీసుకుపోకుండానే టూర్లకు తీసికెళ్లినట్లు కొందరు హెచ్ఎంలతో బోగస్ బిల్లులు పెట్టించి జిల్లా విద్యాశాఖ అధికారులు సైతం కమీషన్లు తీసుకొన్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలో పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైనప్పటి నుంచి ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు కుమ్మక్కై వచ్చిన నిధులలో చాల మేర అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందినట్లు విశ్వసనీయా సమాచారం. వనపర్తి జిల్లా పీఎంశ్రీ పాఠశాలల్లో నిధుల వినియోగంపై ఏసీబీ అధికారులు సమగ్ర విచారణ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారుల అవినీతి బయటపడే అవకాశం ఉందని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.


# సంగారెడ్డి జిల్లా టిజేయూ కన్వీనర్‌గా ఎం గిరి నియామకం

## టి జే యూ రాష్ట్ర కార్యదర్శి బింగి స్వామి

నేటి బోకర్స్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 30



రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్ల టంలో పత్రికేయులు విశేషంగా కృషి చేస్తున్నారని జెర్నలిస్టుల సమస్యలు తీర్చట%శీ% ప్రభుత్వలు విఫలమవు తున్నావన్నావని పేర్కొన్నారు. ఆదివారం రుద్రరాం గణేష్ గడ్డ దేవాలయ వద్ద సంగారెడ్డి జిల్లా టిజేయు జెర్నలిస్ట్ యూనియన్ కార్య వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజేయు జిల్లా కన్వీనర్ గా ఎం. గిరిని నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి బింగి స్వామి నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్‌కు సంబంధించిన నియామకాలపై ముఖ్య నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రధాన కార్యదర్శి బింగి స్వామి మార్గదర్శకత్వంలో, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య సమక్షంలో ముబారక్‌పూర్ గిరి నీ సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా అధికారికంగా నియమించామన్నారు. సంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతం చేయాలనీ పిలువు నిచ్చారు. సంఘం విధానాలు,పాటించాలన్నారు. ప్రతి యూనియన్ సభ్యులు కార్యక్రమాలు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమర్ధవంతంగా అమలు చేయలాన్నారు. అందరి సమన్వయంతో, క్రమశిక్షణ, జర్నలిస్టుల అభ్యున్నతి లక్ష్యంగా నూతన కన్వీనర్ పనిచేయాలని సూచించారు. అన%శీ%తరం టీజెయు జిల్లా కన్వీనర్ ఎం. గిరి మాట్లాడుతూ
సంఘం నమ్మకాన్ని నిలబెట్టేందుకు, ప్రతి జర్నలిస్టుకు అందుబాటులో ఉండేలా సేవలు అందిస్తనన్నారు. ప్రతి జెర్నలిస్ట్ కు తగిన విధంగా సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానన్నారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా యూనియన్ గా నిలపడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి అధ్యక్షులు వలపు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్,, సంతోష్ కుమార్, గణేష్ ఉల్లిగడ్డ ల శివ కుమార్, మర్రి రాజేష్, శేఖర్ కోవూరి సత్యా నారాయణ గౌడ్,,తదితరులు పాల్గొన్నారు.







# ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నిక గడువు

ఫోకస్ న్యూస్ . ప్రతినిధి. సంఫీ నరసింహులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నోటిఫికేషన్ విడుదల కావడంతో ఈనెల 27 నుంచి 29 వరకు సర్పంచ్ అభ్యర్థుల నుంచి మరియు వార్డ్ మెంబర్ల నుంచి నామినేషన్ పద్యాలను సేకరించింది. మీ అభ్యర్థుల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అందోల్ నియోజకవర్గంలోని నామినేషన్ పత్రాలు సమర్పించడానికి భాజా భజంత్రులతో మరియు డాన్స్ ప్రోగ్రామ్లతో వచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ కు అందజేయడం జరిగింది. ఎటువంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతలు ఏర్పాటు చేశామని ఏమి అల్లంటూ గొడవలు జరగకుండా ప్రశాంతంగా సర్పంచ్ల నామినేషన్ ప్రక్రియ ముగిసిందని ఎంపీడీవో సీతారామమ్మ తెలిపారు

# వేములపల్లి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగ మొదటి నామినేషన్

వేములపల్లి (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30




జరుగుతున్నటువంటి స్థానిక ఎన్నికలలో భాగంగ మిర్యాలగూడ నియోజకవర్గంలో ఆదివారం నుండి నామినేషన్ కార్యక్రమం మొదలైయాయి. ఈ సందర్భంగ వేములపల్లి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగ గ్రామానికి చెందిన పుట్టల జానయ్య తొలి నామినేషన్ వేయడం జరిగింది తన నామినేషన్ పత్రాలను మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి బీ. యోగేశ్వర్ కు అందిచడం జరిగింది. ఆయన వెంట తన అభ్యర్థిత్వాన్ని బలపరిచినటువంటి పుట్టల సైదులు ఉన్నారు.